విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 10, మార్చి 2023

కబ్జా.....కబ్జా....కబ్జా....

- బుగ్గన ఇలాకాలో అనుచరుల కబ్జాల పర్వం
- పట్టించుకోని రెవిన్యూ, మున్సిపల్ అధికారులు

విశాలాంధ్ర - డోన్ : జాగా కనిపిస్తే చాలు.... కబ్జా చేయడమే వైసీపీ నేతలు పని....కబ్జాకు కాదేదీ కానర్హం అన్నట్టుంది వైసీపీ నేతల ప్రభుత్వ భూములపై దృష్టి సారించారు. కోట్లాది రూపాయల విలువ చేసే భూములపై కన్ను వేశారు. రెవిన్యూ, మున్సిపల్ అధికారులను మ్యానేజ్ చేసి భూమిపై వాలరు.ప్రభుత్వ అవసరాల కోసం ఉన్న స్థలాన్ని కబ్జా చేసి ఏకంగా రాళ్లు పాతి వాటాలు వేసుకున్నారు.

విలువైన భూమి కబ్జా.....

డోన్ పట్టణం లో కళ్యాణ్ రియల్ ఎస్టేట్ 380,383/1,2,3,385 పలు సర్వే నెంబర్ లో రియల్ ఎస్టేట్ గతంలోవెంచర్ వేశారు.వెంచర్ సంబంధిత యాజమాన్యం అప్పట్లో గ్రామపంచాయితీకి ఇచ్చిన గుడికి,బడికి వదిలిన భూమిని,ఆ ప్రక్కనే ఉన్న ప్రభు త్వ భూమిని పది రోజుల నుండి ఆక్రమించి ఇళ్ళ కోసం పునాదులు యథేచ్ఛగా తవ్వుతున్నారు. జేసీబీ లతో పనులు చేయిస్తూ బరితెగిస్తున్న ఆర్థిక మంత్రి బుగ్గన అనుచరులు. దీని విలువ మార్కెట్ లో రెండు, కోట్లరుపాయల ఉంటిదని అంచనా.

అటువైపు వెళ్లని రెవిన్యూ, మున్సిపల్ అధికారులు....

కోట్లాది రూపాయల విలువచేసే ప్రభుత్వ భూములు కబ్జా గురవుతున్న రెవెన్యూ, మున్సిపల్ అధికారులు అటువైపు వెళ్లడం లేదు. సామాన్యులు ప్రభుత్వ భూమి ఇంటి జాగా కోసం వెళ్తే పట్టించుకోని అధికారులు ఈ విషయంలో నోరు మెదక పోవడంలో అంతర్యమేమితో చెప్పాలి. ప్రజలు ఎక్కడైనా వంకల వాగులో సెంటున్నర స్థలంలో ఇంటి కోసం గుడిసె వేసుకుంటే రెవెన్యూ మున్సిపల్ అధికారులు తొలగిస్తున్నారు. అయితే అధికార పార్టీ నేతలు కోట్లాది రూపాయల భూములను కబ్జా చేస్తున్న మిన్న కుండిపోవడంలో అంతర్యమేమిటో అని ప్రశ్నిస్తున్నారు.

కబ్జాదారుల పై కేసులు నమోదు చేయాలి....పట్టణంలో ని కళ్యాణ్ ఎస్టేట్ లో ప్రభుత్వం భూమిని వైసీపీ నేతలు కబ్జా చేసిన వారిపై కేసులు నమోదు చేయాలని సిపిఐ మండల, పట్టణ కార్యదర్శులు ఎస్.పులి శేఖర్,బి. నారాయణ లు అన్నారు. ప్రభుత్వ అవసరాల కోసం ఉంచిన స్థలాన్ని ఏకంగా వైసీపీ నేతలు కబ్జాచేయడం విడ్డూరంగా ఉందన్నారు. మంత్రి బుగ్గన రాజారెడ్డి తమ పాలన పారదర్శరకంగా, అవినీతికి ఆస్కారం లేకుండా ఉంటుందని గొప్పలు చెబుతున్నదే తప్ప.... కిందిస్థాయిలో మాత్రం ఇందుకు భిన్నంగా ఉందని మండిపడ్డారు. వెంటనే రెవిన్యూ, మున్సిపల్ అధికారులు కబ్జాకురైన స్థలాన్ని కాపాడి ప్రభుత్వ అవసరాల కోసం ఉపయోగించాలన్నారు. కబ్జా చేసిన వారి పై కేసులు నమోదు చేయాలని కోరారు. లేకపోతే ఉద్యమాలు దృతం చేస్తామని హెచ్చరించారు.

చట్ట సభల్లో వాణి వినిపించే వారికి అవకాశం ఇవ్వండి

విశాలాంధ్ర - నంద్యాల : చట్ట సభల్లో ఉపాధ్యాయుల, పట్టబద్రుల యొక్క వాణిని వినిపించి వారికి న్యాయం జరిగేలా కృషి చేసే పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి కోరారు. గురువారం నంద్యాలలో 2వ రోజు పశ్చిమ రాయలసీమ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి విస్తృతంగా వివిధ కళాశాలలో పాఠశాలలో పర్యటించారు. పట్టణంలోని ఏవిఆర్ కళాశాల, ఎస్డిఆర్ స్కూల్, లీడర్స్ మాడల్, నంద్యాల పబ్లిక్ స్కూల్, ఆర్జీఎం ఇంజనీరింగ్ కాలేజ్, న్యూక్లిఎస్, నారాయణ, వెంకటేశ్వర, నలంద, నేషనల్, వెలాసిటీ కళాశాలలతోపాటు బాల అకాడమీ, గుడ్ షెఫర్డ్ పాఠశాలలో ఆయన ఉపాధ్యాయులతో కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. వీరి వెంట సీపీఐ, ఎస్టియు, జిల్లా నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిడిఎఫ్ బలపరిచిన పశ్చిమ రాయలసీమ నియోజకవర్గ ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థులు కత్తి నరసింహారెడ్డి, పోతుల నాగరాజుల విజయం కోసం నంద్యాల పట్టణంలో ఉన్నటువంటి వివిధ ప్రైవేట్ విద్యాసంస్థలలో పిడిఎఫ్ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేతివృత్తిదారుల రాష్ట్ర సంక్షేమ సంఘం అధ్యక్షులు రామాంజనేయులు, ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు రంగనాయుడు, ఇన్సాఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాబాఫకృద్దిన్, ఎస్టియు నాయకులు చంద్రశేఖర్, మౌలాలి, ఆజం బెగ్, ఏఐటియుసి నాయకులు శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనుంజయుడు, నాయకులు సురేష్ పాల్గొన్నారు.

స్పందించిన అధికారులు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని స్థానిక ఎం.వి. నగరంలో ప్రవేట్ వెంచర్ ను ఏర్పాటు చేశారు. సదరు వెంచర్ దారులు ఒక అడుగు ముందుకు వేసి కేసీ కెనాల్ కు సంబంధించిన 82 సెంట్ల స్థలాన్ని రస్తాగా మార్చి వెంచర్ ఏర్పాటు చేశారు. ఇందుకు సంబంధించి విశాలాంధ్రలో పత్రికలో ఈనెల 4వ తేదీన కథనం వెలువడింది. దీంతో కలెక్టర్ స్పందించి పూర్తి వివరాలను సేకరించి కేసి కెనాల్ స్థలాన్ని గుర్తించాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రెవెన్యూ అధికారులు, కేసీ కెనాల్ అధికారులతో కలిసి సర్వే నెంబర్ 1537 నుండి 1545 వరకు ఉన్న కేసీ కెనాల్ స్థలాన్ని గుర్తించి కెసి కెనాల్ అధికారు లకు చూపించారు. దీంతో సదరు అధికారులు కెసి కెనాల్ ఆక్రమిత స్థలంలో తమ స్థలంగా బోర్డును పాతారు. దీంతో రైతన్నలు ఆనందం వ్యక్తం చేశారు.

టీడీపీ నాయకుడి మృతికి సంతాపం

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణంలోని నాగులకట్ట వీధికి చెందిన టీడీపీ నాయకుడు కార్పెంటర్ హుసేన్‌మియ్య(67) అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు.విషయం తెలుసుకున్న మాజీ మంత్రి భూమా అఖిలప్రియ చాగలమర్రి చేరుకొని మృత దేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు.మృతుడి కుటుంబ సభ్యులకు తమ ప్రగాడ సానుభూతి వ్యక్తం చేశారు.టీడీపీ రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు ముల్లా అన్సర్‌బాష,టిఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి గుత్తి నర్సింహులు,నంద్యాల పార్లమెంటరీ బిసిసెల్ స్పోక్ పర్సన్ సల్లా నాగరాజు,జెట్టి నాగరాజు,ఆలంసాగారి ఖలీల్,షాభా, అమీర్, భాష,నాగూ ర్,బషీర్,గఫార్, అజీం,ఇర్షాద్,టైలర్ మదార్‌సా,హుసేన్‌ఫీరా,నూర్‌బాష, పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాల పరిశీలన

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : ఈనెల 13వ తేదీన జరగనున్న శాసనమండలి ఎన్నికల నిర్వహణలో భాగంగా మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల యందు పట్టభద్రులు, ఉపాధ్యాయుల సంబంధించి పోలింగ్ కేంద్రాలను సెక్టరియల్ అధికారి సునీల్ రెడ్డి, ఎంపీడీవో సుబ్బరాజు తదితర అధికారులు గురువారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలలో త్రాగునీరు,విద్యుత్ సరఫరా, మరుగుదొడ్లు, మొబైల్ నెట్వర్కు తదితర వసతుల వివరాలను వారు అక్కడి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ,పోలీస్ సిబ్బందికి సెక్టోరియల్ అధికారి పలు సూచనలు చేశారు.1021 మంది ఓటర్లగా ఉన్న గ్రాడ్యుయేట్లు పోలింగ్ స్టేషన్ నెంబర్ 357 లో,66 మంది ఓటర్ల ఉపాధ్యాయులు పోలింగ్ స్టేషన్ నెంబర్ 161 లో ఓటు హక్కును వినియోగించుకొని ఉన్నారని తెలిపారు. వీరి వెంట ఆర్ ఐ రాముడు, మండల సర్వే హరికృష్ణ, జూనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ నరసింహులు తదితరులు ఉన్నారు.

గర్భిణులకు అన్నదానం

విశాలాంధ్ర - శిరివెళ్ల : సుదూర ప్రాంతాల నుండి వైద్య సేవలకు వచ్చే గర్భిణీ మహిళలకు క్రి.శే అలువాల వేణుగోపాల్ జ్ఞాపకార్థం అయన ధర్మ పత్ని అలువాల సుదామని,కుటుంబ సభ్యులు అన్నదానం ఏర్పాటు చేసి మానవత్వాన్ని చాటుకున్న సేవా దృక్పథం శిరివెళ్ల మండలం యర్రగుంట్ల గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. యర్రగుంట్ల గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రధాన మంత్రి మాతృత్వ సురక్ష వందన యోజన పథకం కింద వైద్య సేవల కోసం వచ్చే గర్భిణీ మహిళలకు మధ్యాహ్న సమయంలో స్వామి వివేకానంద ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆలువాల సుదామని గారు,వారి కుమారుడు అలువాల సునీల్ శ్రేష్టి గారు,కోడలు శ్రీమతి వసుంధర గారు అన్నదాన సౌకర్యం కల్పించారు. ప్రత్యేక గైనకాలాజిస్ట్ చే ప్రత్యేక చికిత్సలకు హాజరైన గర్భిణీల కువారి వెంట వచ్చు సహాయకులకు, స్వామి వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో భోజన వసతిని ఏర్పాటు చేయడం మానవతా సేవా దృక్పథంతో చేయడం హర్షించ దగ్గ విషయం అన్నారు. వైద్య ఆరోగ్య సంక్షేమ సిబ్బంది, స్వామి వివేకానంద ట్రస్ట్ కమిటీ సభ్యులు,అలువాల ఫ్యామిలీ పాల్గొన్నారు.

మహిళలకు ఆసరా

విశాలాంధ్ర -రుద్రవరం : మహిళల జీవనోపాధి మెరుగు పరుచుకొనే ప్రక్రియలో భాగంగా ప్రధానమంత్రి ఫామ్ లేషన్ మైక్రో ఎంటర్ప్రైజెస్ వారి సౌజన్యంతో బ్యాంకు రుణాలను ఇవ్వడం జరుగుతుందని జిల్లా ఫుడ్ ప్రాసెసింగ్ అధికారి ఉదయ్ తెలిపారు.గురువారం స్థానిక వెలుగు కార్యాలయంలో క్లస్టర్ కోఆర్డినేటర్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలోని మహిళలకు మసాలా దినుసుల, వండ్ల రసాలను, కారం పొడిలను తయారు చేసే మిషన్లను సబ్సిడీతో రుణ సదుపాయం అందివ్వడం జరుగుతుందని తెలిపారు. దీనిని ప్రతి మహిళ సద్వినియోగం చేసుకొని వారి జీవనోపాధి మెరుగు పరుచుకొనేలా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు క్లస్టర్ కోఆర్డినేటర్లు పుల్లయ్య, చంద్రపాల్, పుల్లయ్య, పలువురు వెలుగు సిబ్బంది ఉన్నారు.

సమానత్వంతోనే దేశాభివృద్ధి

విశాలాంధ్ర - బనగానపల్లి : బనగానపల్లె పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో జాతీయ సేవా పథకం(యన్ ఎస్ ఎస్) ,ఐ క్యూ ఏ సి ఆధ్వర్యములో మహిళా దినోత్సవాన్నీ నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ స్వర్ణలతా దేవి మాట్లడుతూ స్త్రీలకు పురుషులు తో సమానముగా భావించి వారిని ఆదరించినపుడే సమాజం మెరుగుపడుతుందన్నారు. విద్య ఉద్యోగ రంగాలలో స్త్రీలు తమను నిరూపించుకోవడానికి ప్రయత్నం చేయాలనీ కోరారు. దేశాభివృద్ధి స్త్రీ పురుష సమానత్వం తోనే సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మహేశ్వర రెడ్డి, వెంకట నారాయణ, కౌసల్య దేవి, టి. సూర్యనారాయణ రెడ్డి, కె. బడేసాహెబ్,రామకృష్ణ, నీతమ్మ ,వరలక్ష్మి, వహీదా, తదితరులు పాల్గున్నారు.

ప్రజాస్వామ్య విలువలు కాపాడుకోవాలంటే పిడిఎఫ్ అభ్యర్థులను బలపరచండి

విశాలాంధ్ర - నంద్యాల రూరల్ : రాష్ట్ర శాసన మండలిలో ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాలంటే ప్రోగ్రెసివ్ డెమోక్ర ట్రిక్ ఫ్రెంట్ (పిడిఎఫ్) అభ్యర్థులలైన పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీలోనున్న కత్తి. నరసింహారెడ్డిని, పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలోనున్న పోతుల.నాగరాజును బలపరిచి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నంద్యాల సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ లు అన్నారు. గురువారం వారు ఫోన్ ద్వారా విశాలాంధ్రతో మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన జరుగు ఎమ్మెల్సీ ఎన్నికల్లో 198 ప్రజాసంఘాలు బలపరుస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థులైన కత్తి.నరసింహారెడ్డికి,పోతుల.నాగరాజుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించే బాధ్యత మన అందరిపై ఉన్నదని వారు తెలిపారు. ఉపాధ్యాయుల బ్యాలెట్ నమూనాలో కత్తి .నరసింహారెడ్డి వరుస నెంబర్ (3) పట్టభద్రుల బ్యాలెట్ నమూనాలో పోతుల.నాగరాజు వరుస నెంబర్(27) ఓటు (టిక్ మార్క్) ద్వారా వేయాలని వారు పేర్కొన్నారు.కాగా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) భారత కమ్యూనిస్టు పార్టీ (మార్కిస్ట్ పార్టీ)ల రాష్ట్ర నాయకత్వం అలాగే వామపక్ష ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పశ్చిమ రాయలసీమ జిల్లాల్లో ప్రచారం నిర్వహించడం జరిగిందన్నారు. అందువల్ల పిడిఎఫ్ అభ్యర్థులు గెలిచే అవకాశం మెండుగా ఉన్నదని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. మేధావులు, ఉపాధ్యాయులు, ప్రొఫెసర్సు, డాక్టర్సు, ఆయా రంగాలకు చెందిన ఉద్యోగస్తులు మరియు పట్టభద్రులు, ఇరువురికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి శాసనమండలిలో ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని ఆయన ఓటరులను కోరారు.

శాసనమండలికి ప్రశ్నించే వారిని ఎన్నుకోండి

విశాలాంధ్ర - వెలుగోదు : పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికలు మార్చి

13న జరుగుతున్నందున పట్టభద్రుల ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థిడాక్టర్ పోతుల నాగరాజు గెలుపుకై వెలుగోడు మండలం లోని వేల్పనూరు గ్రామంలో గురువారం అవాజ్ కమిటీ జిల్లా నాయకులు మహమ్మద్ రఫీ, జాతీయ బి.సి.సంఘము రాష్ట్ర కార్యదర్శి రఘు రాముడు యాదవ్, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కత్తి రామదాసు, డాక్టర్ పోతుల నాగరాజు గెలుపు కోసం ఇంటింటా తిరిగి ప్రచారం చేయడం జరిగింది. వారు మాట్లాడుతూరాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు నిరుద్యోగ సమస్యను పెంచి పోషిస్తూ నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతుంది అన్నారు. బిఏ ఎంబిఏ బీటెక్‌లు చదివి రోడ్లపై ఆటోలు నడుపుతూ, షాపు గుమస్తాలుగా, బజార్ అమాలీలుగా, దినసరి కూలీలుగా జీవిస్తున్నారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మేము అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఇవ్వలేదన్నారు. వరుస నెంబర్ 27 కు ఎదురుగా (1) అని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారన్నారు.

విశాలాంధ్ర - బనగానపల్లి : పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బీసీ ఎస్సీ ఎస్టీ ముస్లిం మైనార్టీ సమైక్య జిల్లా అధ్యక్షులు పెరుగు శివకృష్ణ యాదవ్ కోరారు. గురువారం బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో ఇంటింటికి తిరిగి పోతుల నాగరాజును గెలిపించాలని బీసీ సంఘం యాదవ సంఘం వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.శివ కృష్ణ యాదవ్ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ ప్రజా సమస్యలపై నిత్యం ప్రజావాణిని వినిపించే పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.బిసి సంఘం జిల్లా నాయకులు పాండురంగ యాదవ్ అఖిల భారత యాదవ మహాసభ బనగానపల్లె నియోజకవర్గం కన్వీనర్ మద్దయ్య యాదవ్ ,మండల అధ్యక్షులు గణ మద్దిలేటి యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి శంకర్ యాదవ్, కార్యదర్శి శ్రీరాములు యాదవ్, నాయకులు కొంగని పవన్ కుమార్ యాదవ్ ,లింగాల కుమారస్వామి, పి.బి హరికృష్ణ' బాదుల్లా పివి గణేష్, మధు, శివ పాల్గొన్నారు.

గ్రంధాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : గ్రంథాలయంలోని పుస్తకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఉన్నత శిఖరాలను చేరుకోవాలని గ్రంథాలయ అధికారి అరుణ అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఆళ్లగడ్డ లోని శాఖ గ్రంథాలయంలో వ్యాస రచన ,వకృత్వ పోటీలు నిర్వహించారు. అందులో భాగంగా గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ఆళ్లగడ్డ గ్రంథాలయ అధికారి అరుణ, వై పి పి ఎం ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రాజయ్య, ఇంగ్లీష్ ఉపాధ్యాయులు ఖాజా మోహిద్దీన్ అవార్డ్స్ మరియు సర్టిఫికెట్స్ అందజేశారు. పోటీలలో ఎద్దుల పాపమ్మ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్ని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి అరుణ మాట్లాడుతూ గ్రంథాలయంలోని పుస్తకాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. అన్ని రకాల పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలు గ్రంథాలయంలో అందుబాటులో ఉన్నాయన్నారు.వైపిపిఎం హైస్కూల్ ఇంచార్జి ప్రధానోపా ధ్యాయులు రాజయ్య మాట్లాడుతూ అన్నీ రంగాలలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని సూచించారు. స్త్రీ యొక్క విజయం మన అందరిది అని పేర్కొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగుకు సిద్ధం కండి

విశాలాంధ్ర - నంద్యాల : గ్రాడ్యుయేట్, టీచర్స్, స్థానిక సంస్థల శాసనమండలి ఎన్నికల పోలింగ్‌కు సంబంధించి సర్వం సిద్ధం కావాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. గురువారం విజయవాడ ఎన్నికల ప్రధాన కార్యాలయం నుండి ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ఏర్పాట్లపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ ఈ నెల 13న నిర్వహించే పట్టభద్ర, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియకు సర్వం సిద్ధం కావాలని అన్ని జిల్లాల కలెక్టర్లను సూచించారు. పాకింగ్ సరళిలో ఎక్కడా ఎలాంటి లోటుపాట్లకు తావివ్వకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని, బ్యాలెట్ బాక్సులు సీల్ చేసినపుడు, ఓపెన్ చేసే సమయాల్లో వీడియో తప్పనిసరిగా తీయించాలని సి.ఈ.ఓ కలెక్టర్లను కోరారు. స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్ తో పాటు జాయింట్ కలెక్టర్ నిశాంతి. టి,డిఆర్ఓ పుల్లయ్య పాల్గొన్నారు.

టీడీపీ అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర - బనగానపల్లి : 13న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలలో టిడిపి అభ్యర్థులను పట్టభద్రులు ఉపాధ్యాయ సంఘాలు ఉద్యోగస్తులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. బనగానపల్లె పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంకు గురువారం నాడు అచ్చం నాయుడు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి బీదర్ రవి చందర్ రావడం జరిగింది. ఈ సందర్భంగా బనగానపల్లి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి వారిని స్వాధరంగా ఆహ్వానించి సన్మానించడం జరిగింది. అచ్చం నాయుడు మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల కాలంలో ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్ సైకో ముఖ్యమంత్రి గా వ్యవహరిస్తూ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశాడు. ముఖ్యమంత్రి నాలుగేళ్ల పాలనలో11.50 లక్షల కోట్లు అప్పు చేశారని అలాగే స్వయంగా ముఖ్యమంత్రి బటన్ నొక్కి1.80 లక్షల కోట్లు వంచామని జగన్ చెప్తున్నారని మిగిలిన 10 లక్షల కోట్లు ఎక్కడికి వెళ్లాయని ముఖ్యమంత్రి సూటిగా ప్రశ్నించడం జరిగింది. విశాఖలో నిర్వహించిన సమ్మెట్ లొ బోగస్ జగన్ నమ్మి ఒక పారిశ్రామికవేత్త కూడా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టలేదన్నారు. ముందుగా చంద్రబాబు హయాంలో వచ్చిన పరిశ్రమలు ఎందుకు వెనక్కి వెళ్లాయో రాష్ట్ర ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలన్నారు. విశాఖ సమ్మెట్ లొ సోలార్ ఎనర్జీ పేరుతో తన సొంత మనుషుల కంపెనీల ద్వారా వేల ఎకరాల భూమిని దోపిడీకి జగన్ పథకం రచన చేశాడన్నారు.జగన్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.జగన్ సంక్షేమం పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారు తెలుగుదేశం పార్టీ పథకాలనే పేర్లు మార్చి ఇస్తున్నారు.రాష్ట్రంలో అభివృద్ధి మాత్రం సున్నా జగన్ నాలుగేళ్ల పాలనలో రోడ్లు పరిశ్రమలు, ఇరిగేషన్ ప్రాజెక్టులు ఒకటి పూర్తి చేయలేదన్నారు. తెలుగుదేశం ఐదేళ్ల కాలంలో చంద్రబాబు నాయుడు సాగునీటి ప్రాజెక్టుల కోసం 65 వేల కోట్లు రూపాయలు ఖర్చు చేస్తే ఈ నాలుగేళ్లలో జగన్ రెండు వేల కోట్ల రూపాయలైనా ఖర్చు చేశారా ప్రశ్నించార. రాష్ట్రానికి రాజధాని ఒకసారి ఒకటి చెప్పి గందరగోళం సృష్టిస్తున్నారన్నారు. ప్రతిపక్షం లేకుండా ఇతర రాజకీయ నాయకులను అక్రమ కేసు పెట్టి కేవలం వైసీపీ పార్టీ మాత్రమే 30సంవత్సరాలు అధికారంలో ఉండాలని నీచమైన వ్యూహాలు రచిస్తున్నారని తెలుగుదేశం పార్టీ స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన పార్టీని ఐదు కోట్ల ప్రజల గుండెల్లో నందమూరి తారక రామారావు చిరస్థాయిగా నిలిచి ఉన్నారన్నారు. నిత్యవసర ధరలు టిడిపి ప్రభుత్వంలో ఏ విధంగా ఉన్నాయి మరి నేను ఏ విధంగా ఉన్నాయని ప్రజలు గమనించాలన్నారు. అసాధారణమైన ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇచ్చి ఒక్క అవకాశం అని అధికారంలోకి వచ్చి రాష్ట్రంలోని వ్యవస్థలని భ్రష్టు పట్టిస్తున్నారు. ఎన్నికలు వచ్చాయి కాబట్టి ఉద్యోగుల ఓట్లు కోసం డ్రామాలు మొదలుపెట్టారు రూ.3000 కోట్లు తో ఉద్యోగుల బకాయిలు మొత్తం చెల్లిస్తామని చర్చల పేరుతో ఉద్యోగులను మోసం చేస్తున్నారు ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఉద్యోగుల బకాయిలకోసం రూ. మూడు వేల కోట్లు వెంటనే విడుదల చేయాలనరు.డబ్బులు పంచి ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలవాలని వైసిపి ప్రయత్నిస్తోంది. వారి ఆటలు సాగవు జగన్ కు బుద్ధి చెప్పేందుకు ఓటర్లు సిద్ధంగా ఉన్నారు.వచ్చే శాసనసభ ఎన్నికల్లో వైసిపికి ప్రజలు బుద్ధి చెప్తారు. లోకేష్ బాబు నాయకత్వంలో 160స్థానాల్లో టిడిపి పార్టీ గెలిచి అధికారంలోకి రావడం తథ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బిసి.జనార్ధన్ రెడ్డి పివి. కుమార్‌రెడ్డి, అంబాల రామకృష్ణారెడ్డి, తులసి రెడ్డి, భాస్కర్ రెడ్డి, బెడుదల మహేశ్వర్ రెడ్డి, బురానుద్దీన్, ఖాసింబాబు, బండి మాలిశ్వర్ రెడ్డి, సింకేశ్వర్‌రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, వెల్కమ్ అల్తాఫ్, బొబ్బల గోపాల్ రెడ్డి, టంగుటూరు సీనయ్య, రఘునాథ్ రెడ్డి, రాయలసీమ సలాం, అత్తర్ కలం, అర్షద్, పుల్లారెడ్డి, నాగేంద్ర, నియోజవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దాడులకు పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర - నంద్యాల : గోస్పాడు మండలంలోని పసురుపాడు గ్రామంలో ఒక వివాహ కార్యక్రమానికి హాజరైన నంద్యాలకు చెందిన కొందరు అర్ధరాత్రి సమయంలో తప్పతాగి వీరంగం చేశారు. వాళ్లు వాళ్లు గొడవ పడుతూ స్థానిక ఇళ్లపై హోటళ్లపై రాళ్లతో దాడి చేశారు. తమ హోటల్ పై ఎందుకు రాళ్లు వేస్తున్నారని అడిగిన గోస్పాడు మండల సిపిఐ సహాయ కార్యదర్శి షేక్ జిలాని భాష పై రాళ్లతో దాడి చేశారు. విషయం తెలుసుకున్న గోస్పాడు మండల కార్యదర్శి హరినాథ్, మండల జాయింట్ సహాయ కార్యదర్శి గోకారి రాళ్ల దాడిలో గాయపడిన షేక్ జిలాని భాషను పరామర్శించి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాళ్లతో దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నరసింహుడు, నడిపి వెంకటేశ్వర్లు, మౌలా, నక్క నాగరాజు, గాబ్రియేలు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు

విశాలాంధ్ర- ఉయ్యాలవాడ: ప్రధానమంత్రి మాతృత్వ యోజన పథకంలో భాగంగా మండలంలోని మాయలూరు, ఉయ్యాలవాడ ప్రాదమిక ఆరోగ్య కేంద్రంలో 60 మంది గర్భిణీ మహిళలకు గురువారం వైద్య పరీక్షలు నిర్వహించినట్లు రాబర్ట్ కెనడి, రమేష్ చంద్ర బాలాజీలు తెలిపారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ తో గ్రామాలలో ఇంటి వద్దనే వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. హై రిస్క్ గర్భిణీలను ముందుగానే గుర్తించి సుఖ ప్రసవాలు జరిపించేందుకు, మాతా శిశు మరణాలు నియంత్రించేందుకు చర్యలు తీసుకున్నట్లు వివరించారు. గర్భం దాల్చిన నాటి నుండి ఆశ, ఏఎన్ఎంలు ఇళ్ల వద్దకు వెళ్లి గర్భిణీల వివరాలు సేకరించడం జరుగుతుందన్నారు. ప్రతినెల తొమ్మిదవ తేదీన ప్రధానమంత్రి మాతృత్వ యోజన పథకం కింద అవగాహన కల్పించడంతో పాటు గర్భవతులకు చికిత్సలు చేసి మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు లక్ష్మీదేవి, కృష్ణ, దస్తగిరి, సిబ్బంది పాల్గొన్నారు.

రుణాల రికవరీలో నిర్లక్ష్యం వీడండి

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : స్త్రీ నిధి రుణాల రికవరీలో వెలుగు సిబ్బంది నిర్లక్ష్యం వీడి బకాయిలు వసూలు చేయాలని మేనేజర్ అరుణ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. గురువారం స్థానిక ఇందిరా కాంతి కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. సంజామల, కోవెలకుంట్ల, అవుకు, కొలిమిగుండ్ల, ఉయ్యాలవాడ మండలాల పరిధిలో స్త్రీ నిధి ద్వారా పొదుపు మహిళలు తీసుకున్న రూ. 1.66 కోట్లు బకాయిలు ఉన్నాయన్నారు. 93 గ్రామైక్య సంఘాల ద్వారా 315 గ్రూపుల్లోని 3150 మంది మహిళలు ఈ రుణాలు పొందారన్నారు. ఈనెల 15వ తేదీ నుండి 20వ తేదీలోగా 11 శాతం వడ్డీతో రుణాలు రికవరీ చేసేలా ఆయా మండలాల ఏపీఎంలను, సిబ్బందిని ఆదేశించామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం స్త్రీ నిధి ద్వారా రూ.22 కోట్లు పొదుపు నిర్వహణలో లావాదేవీలు సక్రమంగా నిర్వహిస్తున్న గ్రూపులను గుర్తించి రూ. 9 కోట్లు 450 గ్రూపుల్లోని 4500 మంది పొదుపు మహిళలకు అందజేయడం జరిగిందన్నారు. ఉయ్యాలవాడ మండలంలో వివో ఏల నిర్లక్ష్యంతో స్త్రీ నిధి ద్వారా తీసుకున్న రూ. 56 లక్షల రుణాలు పెండింగ్లో ఉన్నాయన్నారు. రుణాల రికవరీలో నిర్లక్ష్యం వహించే వి ఓఎల పై చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏపీఎం శేఖర్, సిసి గంగన్నలు పాల్గొన్నారు.

4న విజయవాడ దిగ్బంధనం

విశాలాంధ్ర - శిరివెళ్ల : ఏబిసిడి వర్గీకరణ సాధనకై ఏప్రిల్ 4న విజయవాడ దిగ్బంధనం చేస్తున్నట్లు డాక్టర్ విశ్వనాథ్ తెలిపారు. తాడిపత్రి నుండి ప్రారంభమైన పాదయాత్ర గురువారం 8వ రోజు శిరివెళ్ళకు చేరుకున్నది. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు పాదయాత్ర నిర్వహిస్తూ మాదిగలను చైతన్యం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరయ్య రాజు పెద్దన్నయ్య రామసుబ్బయ్య హుసేని శివ జోసెఫ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి అంపైర్‌గా ఓబుల్‌రెడ్డి

విశాలాంధ్ర - చాగలమర్రి : చాగలమర్రి పట్టణానికి చెందిన వ్యాయామ సంచాలకులు చంద్రఓబుల్‌రెడ్డి బ్యాడ్మింటన్ జాతీయ స్థాయి అంపైర్‌గా ఎంపికయ్యాడు. చాగలమర్రి కి చెందిన ఓబుల్‌రెడ్డి కడప జిల్లా రాజుపాలెం మండలం టంగుటూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో వ్యాయామ సంచాలకులు గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా అంపైర్‌గా ఎంపికైన చంద్రఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ గత నెల 2 నుంచి12వరకు రాజస్థాన్ లో జరిగిన అర్హత పరీక్షలో పాల్గొని పరీక్ష వ్రాసానన్నారు.ఈ పరీక్షలో అర్హత సాధించి జాతీయ స్థాయి అంపైర్‌గా ఎంపికయ్యానన్నారు.ఈ పరీక్షలో దేశంలోని ప్రతి రాష్ట్రం నుంచి 120 మంది చొప్పున పరీక్షలో పాల్గొనారన్నారు. దేశం మొత్తం మీద 27 మంది అర్హత సాధించగా అందులో తాను ఒకరినన్నారు.జాతీయ స్థాయి అంపైర్‌గా ఎంపికైన చంద్రఓబుల్‌రెడ్డి ని పలువురు అభినందించారు.

ఎమ్మెల్సీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

విశాలాంధ్ర - పాములపాడు : ఈనెల 13న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని సెక్టోరియల్ ఆఫీసర్ ఆంజనేయులు తెలిపారు, గురువారం మండల కేంద్రమైన పాములపాడు లో ఏఎన్నార్ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలని వికలాంగులకు, మహిళలకు, సీనియర్ సిటిజనులకు ప్రత్యేకమైన ఏర్పాటు చేయాలని పోలింగ్ కేంద్రంలో విద్యుత్తు, ఫ్యాన్లు తదితర సౌకర్యాలు ఉండేటట్లు చేయాలని ఓటర్లు పోలింగ్ కేంద్రానికి సెల్ఫోన్లు తీసుకురాకుండా చూడాలని, ఇతరులను ఎవరిని అనుమతించరాదని అని తెలిపారు, మండలంలో 950 యొక్క పట్టభద్రుల ఓటర్లు ఉండగా 36 ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నాయని ఆయన తెలిపారు ఈయన ఎంత తాసిల్దార్ రత్న రాధిక, ఎంపీడీవో సుమిత్రమ్మ, ఎస్సై అశోక్ తదితరులు ఉన్నారు.

www.visalaandhra.com

విశాలాంధ్ర కర్నూలు

కర్నూలు, శుక్రవారం 10, మార్చి 2023

మహిళలు క్రీడల్లో రాణించాలి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : క్రీడా రంగంలో మహిళలు రాణించి ఒలంపిక్స్‌లో పతకాలు సాధించాలని శ్వాస కోశ వైద్య నిపుణులు డాక్టర్ బి.శంకర్ శర్మ సూచించారు. జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు రామాంజనేయులు అధ్యక్షతన గురువారం స్థానిక బి.క్యాంపు క్రీడా మైదానంలో ప్రపంచ మహిళా దినోత్సవ క్రీడా సంబరాలు ఘనంగా జరిగాయి. డాక్టర్ బి.శంకర్ శర్మ మాట్లాడుతూ చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు ఇవ్వటంలో పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. వ్యక్తి ఆరోగ్యంగా ఉండాలంటే క్రీడల సాధన అవసరమన్నారు. ఒలింపిక్ సంఘం ఆధ్వర్యంలో ఇటు వంటి పోటీలు నిర్వహించి ప్రోత్సహించటం పట్ల ఆయన నిర్వాహకులను అభినందించారు. స్పోర్ట్స్ కోటతో ఉద్యోగాలు సంపాదించిన మహిళలను శాలువా, జ్ఞాపిక,బొకేలతో అభినందించారు. 1600మీటర్లు, 100 మీటర్ల పరుగులో విజయం సాధించిన వారికి జ్ఞాపకలతో పాటు పథకాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సురేందర్ రగ్బీ, నాగేశ్వరబాబు ఆర్చరీ, డి సుధీర్ హాకీ, నాగరత్నమయ్య ఆర్చరీ,ఎం ఎండి భాష షూటింగ్, కోలా ప్రతాప్ కరాటే, చిన్న సుంకన్న హ్యాండ్ బాల్, ప్రసాద్ టేబుల్ టెన్నిస్,నబి సాబ్ స్పెయ్ మార్షల్ ఆర్ట్, డాక్టర్ చంద్రశేఖర్,ఫిజికల్ డైరెక్టర్లు మల్లేష్,అశోక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతులు వ్యవసాయం మానేస్తే పొలాలు బీడు భూములుగా మారతాయి

విశాలాంధ్ర - కర్నూలు : కౌలు రైతుల జిల్లా సదస్సు మార్చి 15వ తేదీన అస్పరిలో నిర్వహిస్తున్నామని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కె. జగన్నాథం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో కౌలు రైతుల సంఖ్య పెరుగు తున్నదని వ్యవసాయం గిట్టుబాటు కానందువలన రైతులు వ్యవసా యం మానేసి పొలాలను కౌలుకు ఇస్తున్నారని తెలిపారు. భూమి లేని కూలీలు వెనుకబడిన బలహీన వర్గాల వారు వ్యవసాయం మీద ఆసక్తితో కౌలు రైతులుగా మారుతున్నార న్నారు. కౌలు రైతులకు బ్యాంకులు పంట రుణాలు ఇవ్వడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే రైతు భరోసా డబ్బులు, పంట నష్ట పరిహారం, పంటలు నష్టపోతే బీమా డబ్బులు రావడం ఇవ్వడంలేదన్నారు. కౌలు రైతులు కూడా వ్యవసాయం మానేస్తే పంట పొలాలు బీడు భూములుగా మారతాయని కౌలురైతుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వీరికి గుర్తింపు కార్డులు ఇచ్చినా వాటి వల్ల ప్రయోజనం లేదు. కావున వారి సమస్యల పరిష్కారానికి పోరాట కార్యక్రమాన్ని రూపొందించడానికి సదస్సు నిర్వహి స్తున్నామన్నారు. ఈనెల 15వ తేదీన జరిగే సదస్సుకు ఏపీ రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు పి.రామచంద్రయ్య, కౌలు రైతు సంఘాల రాష్ట్ర కన్వీనర్ జమ్ములయ్య, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏ.కాటమయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్యలు హాజరవుతున్నారు. ఈ కార్యక్రమానికి రైతులందరూ హాజరై జయప్రదం చేయాలని తెలిపారు.

విశాలాంధ్ర - దేవనకొండ : కౌలురైతులకు కూడా బ్యాంకులో రుణాలు మంజూరు చేసి ఆదుకోవాలని కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.తిమ్మయ్య, ఎపి రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎం. జగదీష్‌లు కౌలు రైతులు కోరారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో మండల కార్యదర్శి శివశంకర్ అధ్యక్షతన రైతుసంఘం ముఖ్య నాయకులు సమావేశం జరిగింది. వారు మాట్లాడుతూ ప్రకృతి విపత్తులు, రైతులు దుర్భర పరిస్థితులు ఏదుర్కోవడం జరుగుతుందన్నారు. కౌలు రైతులు మరింత నష్టాల్లో ఉన్నారని భూ యజమానుల దగ్గరి నుండి కౌలుకు తీసుకోని సాగు చేసి, విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, కూలీలు, బాడుగలు అన్ని భరించి సాగు చేస్తే సరైన సమయంలో వర్షాలు కురవక పెట్టిన పెట్టుబడులు చేతికి రాక, కౌలు కూడా చెల్లించే పరిస్థితి లేదని వారు అన్నారు. ఈ నెల 15న అస్పరిలో జరుగు కౌలు రైతుల జిల్లా స్థాయి సదస్సుకు కౌలు రైతులు అందరు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జె. ఇబ్రహీం, ఎం.రాజు, విజయ్, కోదండ,లాలు, శ్రీను, కె.రాము, శాబీర్, శేఖర్, భాస్కర్ రెడ్డి, శేషన్న, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ధ్వజ ప్రతిష్ట

విశాలాంధ్ర - కర్నూలు బళ్ళారి చౌరస్తా : భక్తితో ఆరాధిస్తే సకల శుభాలు కలుగుతాయని నగర మేయర్ బి.వై. రామయ్య, ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఉమా మహేశ్వర నగర్‌లో ఉమా మహేశ్వర పరివార, నవగ్రహ, ధ్వజ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి ముఖ్య అతిథిగా నగర మేయర్ బి.వై. రామయ్య, ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా మేయర్, ఎమ్మెల్యే మాట్లాడుతూ ధ్వజస్తంభం చుట్టూ ప్రదక్షిణం చేసిన తరువాత దైవదర్శనం చేసుకోవటం ఆచారం అని, అలాంటి ధ్వజ స్తంభం ఆలయం నిర్మించిన అనతి కాలంలోనే ప్రతిష్టించడం పరిసర ప్రజల భక్తికి నిదర్శనమన్నారు. ధ్వజ స్తంభం దగ్గర కొట్టే గంటను బలి అంటారని, ఒకప్పుడు అడవిలో దారి తప్పిన బాటసారులకు ఎత్తున కనిపించే ధ్వజస్తంభ దీపాలే దారి చూపించేవన్నారు. అప్పట్లో వీటి ఆధారంగా, ఏ గుడినో, పల్లెనో చేరుకొని ప్రజలు అక్కడ తలదాచుకొనేవారని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక, కార్పొరేటర్లు సాపూరు మాధురి, సాన శ్రీనివాసులు, దండు లక్ష్మీకాంత రెడ్డి, నాయకులు సాపూరు వీరయ్య, శివప్రసాద్, కాకనూరు మహేష్ రెడ్డి, సత్యం, శివారెడ్డి, వెంకటరమణ, సంజీవ్ గౌడ్ పాల్గొన్నారు. ప్రీమియం చెక్కును అందజేయడం జరిగిందని వివరించారు. ప్రతి ఒక్కరు కూడా బ్యాంకులో ఇన్సూరెన్స్ పాలసీ చేయించుకోవాలని ఖాతాదారులను కోరారు. ఫీల్డ్ ఆఫీసర్ మద్దిలేటి, బ్యాంక్ సిబ్బంది, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు జీవన్ జ్యోతి బీమా యోజన భరోసా

విశాలాంధ్ర - ఆస్పరి : గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన(పీఎంజేజేబీవై) పథకం భరోసా కల్పిస్తుందని ఎస్బీఐ బ్రాంచ్ మేనేజర్ అమర్నాథ్ శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా(ఎస్బీఐ) మేనేజర్ అమర్నాథ్ శ్రీనివాస్ చేతుల మీదుగా ఆధ్వర్యంలో చొక్కనహళ్లి గ్రామానికి చెందిన బోయ మహాలక్ష్మికి ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ బ్యాంకుల్లో ఖాతా ఉన్న లబ్దిదారుల కోసం కేంద్రప్రభుత్వం ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకాన్ని అమలు చేస్తుందన్నారు. ఈ పథకంలో బీమా నమోదు చేసుకున్న ఖాతా దారుల నుంచి సంవత్సరానికి రూ. 436లను స్వీకరిస్తుంది. పథకంలో చేరి పదవశాత్తు మరణించిన వారి కుటుంబంలో నామినికి రూ. 4లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేస్తామన్నారు. ఇందులో భాగంగా మండలంలోని చొక్కనహళ్లి గ్రామానికి చెందిన బోయ రాజు ఎస్బీఐ బ్యాంకు శాఖలో పీఎంజేజేబీవై పథకం కింద బీమా నమోదు చేయించుకున్నాడని,నామినీగా అతని భార్య బోయ మహాలక్ష్మి ఉందన్నారు. ఇటీవల కాలంలో బోయరాజు రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగిందన్నారు. ప్రమాదంలో భర్తను కోల్పోయి ఒంటరి మహిళ బోయ మహాలక్ష్మికి ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన ఇన్సూరెన్స్ కింద 4లక్షల రూపాయలు బీమా వస్తుంది.

చురుగ్గా సాగుతున్న కొగిల తోట రోడ్డు

విశాలాంధ్ర - హొళగుంద : హొళగుంద నుండి కోకిల తోట వరకు ఐదు కిలోమీటర్ల మేర కొత్త రోడ్డు పనులు చురుగ్గా సాగుతున్నాయి. భారీ వర్షానికి పూర్తిగా అధ్వానంగా మారిన రోడ్డు మరమ్మత్తు కోసం బ్యాంకు లోన్ ద్వారా కోటి 85 లక్షల రూపాయలతో రోడ్డు మరమ్మత్తు చేపట్టినట్లు ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హనీఫ్ వలి తెలిపారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి ఉమ్మనూరు జయరాం వారి సోదరులు గుమ్మనూరు శ్రీనివాసులు గుమ్మనూరు నారాయణస్వామి ఆధ్వర్యంలో రోడ్డు మరమ్మతు చేయడం పట్ల వారికి కృతజ్ఞతలు తెలిపారు. రోడ్డు పనులు నాణ్యతగా చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేశారు. రోడ్డు పనులు నాణ్యతగా చేస్తే నాలుగు కాలాలపాటు మన్నికగా ఉంటుందని రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది ఉండదని ప్రజలు పేర్కొన్నారు. మార్గమధ్యంలో వంక కల్వర్టును 15లక్షల రూపాయలతో మరమ్మత్తు చేపడుతున్నామని అసిస్టెంట్ ఇంజనీర్ తెలిపారు. గ్రామానికి కొత్త రోడ్డు వేయడం పట్ల ప్రజలు రైతులు ఉద్యోగులు మహిళలు వర్షం వ్యక్తం చేశారు.

పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించుకుందాం

విశాలాంధ్ర - కర్నూలు : మార్చి 13వ తేదీన జరిగే పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులైన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజులను గెలిపించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య కోరారు. గురువారం నగరంలో వివిధ సచివాలయాలు,డీఈవో కార్యాలయంలో ప్రచారం నిర్వహించారు. గిడ్డయ్య మాట్లాడుతూ శాసనమండలి ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం డబ్బు, అధికార బలం, దౌర్జన్యంతో, గెలిపే ధ్యేయంగా ముందుకెళుతుందని ఇలాంటి వాటిని ఎండగట్టేందుకు ఉపాధ్యాయ గ్రాడ్యుయేట్ ఓటర్లు విజ్ఞతతో ఆలోచించి వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను ఓడించి పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలి ఆయన పిలుపునిచ్చారు. గతంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయుల పాత్ర మాత్రమే ఉండేదని గతంలో ముఖ్య మంత్రులు కూడా ఈ ఎన్నికల్లో జోక్యం చేసుకోకుండా హుందాగా వ్యవహరించే వారిని జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక వ్యవస్థలన్నిటిని నిర్వీర్యం చేస్తున్నాడ న్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కూడా అభ్యర్థులను భయపెట్టడం, అపహరించ డం లాంటి చర్యలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడ న్నారు. ఇలాంటి దుర్మార్గ పాలనకు చమర గీతం పాడాలంటే నిరంతరం నిరు ద్యోగ, ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజా సమస్యలపై పోరాడే కత్తి నరసింహారెడ్డి, పోతుల నాగరాజుకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి ఈ రాష్ట్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని ఆయన ఓటర్లకు పిలుపునిచ్చారు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసులు డిహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి మహేష్, ఏఐఎస్ ఎఫ్ నగర నాయకులు శ్రీనివాసులు, బన్నీ,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - కర్నూలు : పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ,పట్టభద్రుల శాసన మండలి ఎన్నికల్లో పీడీఎఫ్ బలపరుస్తున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజులకు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని ఇన్సాఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎన్ రసూల్ ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.శరత్‌కుమార్‌లు పేర్కొన్నారు. గురువారం ఓర్వకల్లులో ఏఐఎస్ఎఫ్,ఇన్సాఫ్ ఆధ్వర్యంలో ప్రైవేట్ విద్యాసంస్థల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ నిరుద్యోగుల సమస్యలపై శాసనసభ, శాసన మండలిలో గళం ఎత్తే నాయకులు కరువయ్యార న్నారు.అధికార పార్టీ నాయకులు ఎన్నికై జగన్మోహన్ రెడ్డిని పొగడడం తప్ప, నిరుద్యోగులు ఉద్యోగులు ఉపాధ్యాయుల సమస్యల మీద మాట్లాడలేని పరిస్థితులు నెలకొన్నయని అన్నారు. సీపీఎస్ ను రద్దు చేయాలని పోరాడుతున్న ఉపాధ్యాయులపై ఉక్కు పాదం మోపి వారిపై లాఠీలు చేపించి, అక్రమ కేసులు బనాయిం చారని అన్నారు. ఉద్యోగస్తులు ఉపాధ్యాయులు వారి సమస్యలపై విన్నపించుకోవాలన్నా నిర్బంధాలకు గురిచేసి, అనుమతులు లేవని చేప్పడం దారుణమన్నారు.గతంలో అధికార పార్టీ ఎమ్మెల్సీలు గెలిచినప్పటికి కూడా కేవలం వారు తమ వ్యక్తిగత కార్యకలాపాలు మాత్రమే నిర్వహించి, సమస్యలను గాలికి వదిలేశారని అన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయ పట్టభద్రుల సమస్యలపై

కేవలం పిడిఎఫ్ అభ్యర్థులు మాత్రమే గళమెత్తుతారని అన్నారు. పశ్చిమ రాయల సీమ ఉపాధ్యాయ,పట్టభద్రుల శాసన మండలి ఎన్నికల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజులకు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి వేయించి గెలిపించి, చట్టసభలకు పంపించడం ద్వారా వారి సమస్యలను చట్టసభల్లో గళమెత్తేందుకు అవకాశం కల్పించాలని ఆయన కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో న్యాయవాది దస్తగిరి,ప్రజా సంఘాల నాయకులు సుధాకర్, మద్దిలేటి, అంజి,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - పెద్దకడబూరు : ఈనెల 13న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీడీఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, రంగన్న, జిల్లా సమితి సభ్యులు తిమ్మగురుడు అన్నారు. గురువారం మండల పరిధిలోని హెచ్ మురవణి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెద్దకడబూరులోని ఆదర్శ పాఠశాల, కస్తూరి బా గాంధీ గురుకుల విద్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను కలిసి సీపీఐ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజులకు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కత్తి నరసింహారెడ్డి విద్యార్థి దశ నుండే విద్యార్థి సంఘ నేతగా సమస్యలపై ఉద్యమాలు చేశారన్నారు. కరోనా కష్టకాలంలో కూడా 3652 కిలోమీటర్లు తిరిగి కోవిడ్ తో మరణించిన 152 మంది ఉపాధ్యాయుల కుటుంబాలను

పరామర్శించి ధైర్యం నింపారన్నారు. బహుజన ఉద్యమ సారథి, రాయలసీమ అభివృద్ధి మార్గదర్శి పట్ట భద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు సామాజిక దృక్పథంతో వివిధ సమస్య లపై రాజీ లేని పోరాటం చేస్తున్న సమర్థుడైన నాయకుడు అన్నారు.ఉద్యమ నేతలకు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి శాసనమండలికి పంపాలని ఓటర్లను అభ్యర్థించారు. రైతు సంఘం తాలూకా కార్యదర్శి ఆంజనేయ, ఏఐఎస్ ఎఫ్ నాయకులు రామాంజనేయులు, నాయకులు వీరేష్, ఆంజనేయులు, బీసన్న తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - పత్తికొండ : పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలిచిన ఉద్యమ నేతలు కత్తి నరసింహారెడ్డి, పోతుల నాగరాజులను గెలిపించాలని సీపీఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్ ఓటర్లను అభ్యర్థించారు.

గురువారం మండలంలోని పందికోన గ్రామంలో పట్టభద్రులను కలుసుకొని, సచివాలయ ఉద్యోగులను,ప్రభుత్వ పాఠశాల లలో ఉపాధ్యాయులను కలుసుకొని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పోరాటాలు చేపట్టే ఉద్యమ నేతలను శాసనమండలికి పంపాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. ఈనెల 13న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు లకు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ తాలూకా అధ్యక్షులు నెట్టి కంటయ్య, సిపిఐ నాయకులు పులి శేఖర్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర - పత్తికొండ : పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులు కత్తి నరసింహారెడ్డి, పోతుల నాగరాజులను గెలిపించుకుందామని ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ కార్యదర్శి కృష్ణయ్య, సిఐటియు నాయకులు మధుబాబులు కోరారు. గురువారం మండలంలోని దూదేకొండలో పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ పట్టభద్రులను కలుసుకొని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 13న జరిగే ఎన్నికలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి, పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజుల కు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి, ఏపీ రైతు సంఘం తాలూకా కార్యదర్శి పెద్ద వీరన్న, వామపక్ష ప్రజాసంఘాల నాయకులు సిద్దయ్య గౌడ్, రాముడు, ఆంజనేయులు, ఉపేంద్ర ఆచారి పాల్గొన్నారు.

విశాలాంధ్ర - గూడూరు : ఏఐటీయూసీ గూడూరు మండల నాయకులు శ్రీనివాసులు సిఐటియు డివిజన్ కార్యదర్శి జై మోహన్ స్థానిక కార్మికులు గురువారం గూడూరు పట్టణంలోని పలు కాలనీలలో పర్యటించి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ తరఫున 198 సంఘాలు, కాంగ్రెస్, జనసేన, వామపక్ష పార్టీలు బలపరిచి పోటీ చేసిన గ్రాడ్యుయేట్ ఎం ఎల్ సి అభ్యర్థి పోతుల నాగరాజు, టీచర్ ఎం ఎల్ సి అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు.

విశాలాంధ్ర - హొళగుంద : పశ్చిమ రాయలసీమ కర్నూల్ కడప అనంతపూర్ ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ పిడిఎఫ్ అభ్యర్థులు కత్తి నరసింహారెడ్డి పోతుల నాగరాజు గెలుపు కోసం గురువారం ప్రజాసంఘాల నాయకులు వెంకటేష్ నాగరాజ్ రవికుమార్ ఇంటింట ప్రచారం చేపట్టారు. మండలంలోని ఎండిహళ్ళి ఇంగళధహాల్ పెద్ద గోనెహాలు తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తూ పట్టభద్రులను ఉపాధ్యాయులను కలిసి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలంటూ విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారాల కరపత్రాలు బ్యాలెట్ పత్ర నమూనాలను చూపిస్తూ ఓటర్లను కలుసుకున్నారు. పిడిఎఫ్ అభ్యర్థులు ఎల్లప్పుడూ పోరాటాలకు సిద్ధంగా ఉంటారని ప్రజా సమస్యలు తీర్చడానికి ముందు ఉంటారని అన్నారు. ఈనెల 13న జరిగే ఎమ్మెల్సీ పిడిఎఫ్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

కష్టంతో కాకుండా ఇష్టపడి చదవాలి

విశాలాంధ్రత - పెద్దకడబూరు : కష్టంతో కాకుండా ఇష్టపడి చదవితే పరీక్షలలో మంచి ఫలితం ఉంటుందని ఎంపిడిఓ రమణప్ప విద్యార్థులకు సూచించారు. గురువారం మండల పరిధిలోని గవిగట్టు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. పదవ తరగతి పరీక్షలను ఇష్టంతో చదివి రాస్తే తప్పనిసరిగా మంచి ఫలితం లభిస్తుందని వివరించారు. పదిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులు మణిబాబును ఆదేశించారు. అవసరమైతే తరగతులు నిర్వహించాలని సూచించారు. అనంతరం గ్రామ సచివాలయ సందర్శించి హాజరు రిజిస్టర్ ను తనిఖీ చేసి సమయపాలన పాటించాలని సూచించారు. అలాగే ఆయుష్మాన్ భారత్, రైతు భరోసా టెస్టిమోనియల్స్ సర్వేలను త్వరితగతిన పూర్తిచేయాలని వాలంటీర్లను ఆదేశించారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

విశాలాంధ్ర - అవుకు : ఈనెల 13న జరగబోయే శాసనమండలి ఎన్నికల నిర్వహణలో భాగంగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని గురువారం నియోజక వర్గ నోడల్ అధికారి ఉమాకాంత్ రెడ్డి స్థానిక అధికారులతో కలిసి పరిశీలించారు. నంద్యాల జిల్లా అవుకు పట్టణంలోని బీసీ పాఠశాలలో ఉపాధ్యాయులు, పట్టభద్రులు తమ ఓటు హక్కును నిర్వహించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. మండల వ్యాప్తంగా 1094 మంది పట్టబద్రులు, 47 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును నమోదు చేసుకున్నారు.

శ్రీశైలానికి అధిక సంఖ్యలో తరలి వెళ్ళిన భక్తులు

విశాలాంధ్ర -హొళగుంద : మండలంలోని కొగిల తోట నుండి గురువారం శ్రీశైలం మల్లికార్జున దర్శనం కోసం భక్తులు అధిక సంఖ్యలో తల్లి వెళ్లారు. స్థానిక గాథలింగపు స్వామికి ప్రత్యేక పూజలు చేసి భక్తులు శ్రీశైలానికి వాహనాలు తరలి వెళ్లారు వెంకటాపురం నుండి శ్రీశైలానికి 70కిలోమీటర్ ప్రతి ఏడాది మాదిరిగా శ్రీశైలం దర్శనం కోసం వెళ్తామని భక్తులు తెలిపారు. ప్రజలు సుఖ సంతోషాలతో పాటు ఆరోగ్యంగా ఉండాలని సమృద్ధిగా వర్షాలు కురవాలంటూ ప్రార్థించినట్లు బస్సులు తెలిపారు.

మహిళలు అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలి

విశాలాంధ్ర - పాములపాడు : మహిళలు అన్ని రకాలుగా అభివృద్ధి చెందినప్పుడే దేశాభివృద్ధి చెందుతుందని తాసిల్దార్ రత్న రాధిక తెలిపారు నంద్యాల జిల్లా మండల కేంద్రమైన పాములపాడులోని స్త్రీ శక్తి భవనంలో గురువారం మహిళా దినోత్సవ వేడుకలను ఏపీఎం అనురాధ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రత్న రాధిక,ఎంపీడీవో సుమిత్ర మ్మ, ఏసీ పుల్లయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువారం స్త్రీలు అన్ని రంగాలలో ముందున్నారంటే అది జ్యోతిరావ్ పూలే సావిత్రిబాయి పూలే దంపతులు దేశంలో మొట్టమొదటిసారిగా మహిళలకు చదువుకోవాలని మహిళల చదువుకు పునాది వేయగా,అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా మహిళలకు విద్యా, ఉద్యోగ హక్కులతో పాటు మగవారితో సమాన వేతనం, ప్రసూతి సెలవులు కల్పించి గృహహింస, విడాకుల చట్టాలను, మహిళలకు 50% రిజర్వేషన్ కల్పించారనీ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని ఆనాడే అంబేద్కర్ తెలిపాడని వారు తెలిపారు. మహిళలు అన్ని హక్కులు అనుభవిస్తున్నారు అంటే అది వారి పుణ్యమే అని వారు తెలిపారు. ఈ రోజుల్లో మహిళల మీద విపరీతంగా దాడులు,అత్యాచారాలు,హత్యలు గృహహింస, మహిళల వేధింపులు ఎక్కువయ్యాయని ప్రభుత్వాలు మహిళలకు రక్షణ కల్పించినప్పుడే మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీలు వెలుగు సిబ్బంది, పొదుపు మహిళా సంఘాల లీడర్లు, మహిళలు పాల్గొన్నారు.

వాయిదా పడ్డ ...వారపు సంత దిన కూరగాయల వేలాలు

విశాలాంధ్ర - గూడూరు : నగర పంచాయతీకి చెందిన రోజువారి కూరగాయల మార్కెట్, వారపు సంత మార్కెట్ ,మరియు గొర్రె మాంసం, కమేళలకు సంబంధించి 2023-2024వరకు ఏర్పాటుచేసిన వేలాలను వాయిదా వేసినట్లుగా నగర పంచాయతీ కమిషనర్ శ్రీనివాసులు తెలిపారు. వేలాలు నిర్వహించాల్సిన సమయం దాటినప్పటికీ వేలం పాట కొరకు ఎలాంటి డిపాజిట్లు చెల్లించకపోవడంతో వేలాలను వచ్చే బుధవారం నాటికి వాయిదా వేసినట్లుగా తెలిపారు. గత సంవత్సరం వేలం పాట దక్కించుకున్న గుత్తేదారులు గడుగు దాటినప్పటికీ దాదాపుగా 1,50,000 రూ.వరకు చెల్లించాల్సిన బకాయిలు ఉన్నాయని వాటిని చెల్లించాలని వారికి నోటీసులు అందజేసినట్లుగా తెలిపారు. ఈసారి వేలాలలో పూర్తి మొత్తం చెల్లించిన వారికి మాత్రమే పూర్తి హక్కులు కల్పిస్తామని లేనిపక్షంలో వారు పొందిన వేలం హక్కులను రద్దు చేస్తామని కమిషనర్ శ్రీనివాసులు తెలిపారు.

దేవాలయం దగ్గర వాటర్ ట్యాంక్ నిర్మాణం

విశాలాంధ్ర - వెల్దుర్తి : వెల్దుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని సుంకులమ్మ తల్లి దేవాలయం దగ్గర వాటర్ ట్యాంక్ నిర్మాణానికి తొగర్చేడు గ్రామము చంద్రారెడ్డి కుమారుడు నాగేష్ రెడ్డి వాటర్ ట్యాంక్ విరాళం ఇవ్వడంతో ఎస్ఐ చంద్రశేఖర్ రెడ్డి అధ్వారములో భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గంగపుత్ర సంఘం నాయకులు బాలాజీ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.